నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**అస్త్ర**

హైదరాబాద్‌లోని కంచన్‌బాగ్‌లోని భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన 'అస్త్ర' మిసైల్‌ను రక్షణ శాఖ సహాయ మంత్రి అజయ్ భట్ జనవరి 14న ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కు అప్పగించారు. గగనతలం నుంచి గగనతలంలోకి దూసుకెళ్లే ఈ మిసైల్ 100 కి.మీ. పైగా దూరంలోని లక్ష్యాలను ఛేదిస్తుంది. దీంతో ఎయిర్ టు ఎయిర్ మిసైల్స్‌ను రూపొందించగలిగే దేశాల సరసన భారత్ నిలిచింది.

nipuna
Every Wednesday Free Supplement
07.
21 ఫిబ్రవరి 2024
పేజీలు 8

# 1923లో దళిత రాజకీయ సభను స్థాపించింది ఎవరు?

1. దేశంలో జరుగుతున్న గిరిజన ఉద్యమాలకు కారణం కాని అంశం?
1) గిరిజన భూముల అన్యాక్రాంతం
2) గిరిజన ప్రాంతాల్లోకి గిరిజనేతరులు ప్రవేశించడం
3) గిరిజన సామాజిక-సాంస్కృతిక అస్థిత్వానికి ప్రమాదం ఏర్పడటం
4) గిరిజన మహిళలకు ఆస్తిహక్కు లేకపోవడం శ్రమ దోపిడీ

2. జతపర్చండి.

| గిరిజన ఉద్యమం | సంవత్సరం |
|---|---|
| ఎ. కోల్ తిరుగుబాటు | 1. 1899-1900 |
| బి. ఖోండ్ తిరుగుబాటు | 2. 1840 |
| సి. మధ్యప్రదేశ్ గోండుల అటవీ సత్యాగ్రహం | 3. 1831-32 |
| డి. సంతాల్ తిరుగుబాటు | 4. 1837-46 |
| ఇ. గోండ్ భూ పోరాటం | 5. 1930 |
| ఎఫ్. ముండా తిరుగుబాటు | 6. 1855-56 |

1) ఎ-1, బి-2, సి-3, డి-4, ఇ-5, ఎఫ్-6
2) ఎ-6, బి-5, సి-4, డి-3, ఇ-2, ఎఫ్-1
3) ఎ-3, బి-4, సి-5, డి-6, ఇ-2, ఎఫ్-1
4) ఎ-4, బి-5, సి-6, డి-1, ఇ-3, ఎఫ్-2

3. గిరిజనులు నివసిస్తున్న బస్తర్ ప్రాంతంలో గిరిజనేతరులు చేస్తున్న ఖనిజ వనరుల దోపిడీకి వ్యతిరేకంగా, గిరిజన సంస్కృతి పరిరక్షణ కోసం 1910లో జరిగిన గిరిజన ఉద్యమం?
1) జంగల్ మహల్ తిరుగుబాటు
2) భూమ్‌కాల్ తిరుగుబాటు
3) మహాసంగ్రామ తిరుగుబాటు
4) మహాన్యాయ పోరాటం

4. 1857లో జరగబోయే సిపాయిల తిరుగుబాటును సూచించే ముందస్తు హెచ్చరికగా జరిగిన సంతాల్ తిరుగుబాటుకు నాయకత్వం వహించింది ఎవరు?
1) తీరత్ సింగ్, మంఖాల్ సింగ్
2) గోమ్‌ధార్ కొన్వర్
3) సిద్ధు, కన్హు
4) శంభుధాన్, రూప్‌సింగ్

5. మద్యపానానికి వ్యతిరేకంగా 1915-17 మధ్య కాలంలో ఆత్మనిగ్రహ ఉద్యమాన్ని చేపట్టిన తెగ?
1) ముండా 2) భిల్
3) సంతాల్ 4) గోండు

6. ఒడిశాలోని మల్కన్‌గిరి, లాల్‌గఢ్, కోరాపుట్ ప్రాంతాల్లో వేదాంత, పోస్కో, టాటా స్టీల్ కంపెనీల ఏర్పాటుకు వ్యతిరేకంగా జరుగుతున్న గిరిజన పోరాటం?
1) జంగల్ మహల్ పోరాటం
2) జంగల్ జమీన్ పోరాటం
3) జమీన్ పరిరక్షణ పోరాటం
4) గిరిజన ఆస్తుల పరిరక్షణ పోరాటం

7. పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ కొండ ప్రాంతంలోని సిలిగిరి సబ్ డివిజన్‌లోని నక్సల్‌బరీ గ్రామంలో నక్సలైట్ ఉద్యమం ఎప్పుడు ప్రారంభమైంది?
1) 1967, మార్చి 3
2) 1967, ఏప్రిల్ 3
3) 1967, మే 3
4) 1967, జూన్ 3

8. ఇంద్రవెల్లి కాల్పుల సంఘటన ఎప్పుడు జరిగింది?
1) 1981, మార్చి 20
2) 1981, ఏప్రిల్ 20
3) 1981, మే 20
4) 1981, జూన్ 2

9. శ్రీకాకుళ సాయుధ రైతాంగ పోరాట దినంగా ప్రకటించిన రోజు?
1) 1968, నవంబర్ 25
2) 1968, అక్టోబర్ 25
3) 1968, సెప్టెంబర్ 25
4) 1968, ఆగస్టు 25

10. 1900 సంవత్సరంలో విశాఖపట్నం ప్రాంతంలో కొర్ర మల్లయ్య నాయకత్వంలో జరిగిన గిరిజన తిరుగుబాటు?
1) కొండ దొరల తిరుగుబాటు
2) కోయ దొరల తిరుగుబాటు
3) గొత్తికోయ దొరల తిరుగుబాటు
4) విశాఖ గిరిజన తిరుగుబాటు

11. కుమ్రం భీం జల్, జంగిల్, జమీన్ నినాదంతో 1941లో జరిగిన గోండు ఉద్యమం ప్రభావాన్ని, పర్యవసానాలను అధ్యయనం చేసిన హైమన్ డార్ఫ్ గోండ్వానా ప్రాంతంలోని గోండు, కోలాం, పర్ధాన్ వంటి తెగల సమస్యల పరిష్కారానికి సూచించిన సిఫారసుల్లో సరికానిది?
1) భూమిలేని గిరిజనులకు భూములను పంచడం
2) గిరిజన భూముల పరిరక్షణ కోసం హైదరాబాద్ గిరిజన ప్రాంతాల రెగ్యులేషన్ చట్టాన్ని ప్రవేశ పెట్టడం
3) గిరిజన మహిళలకు ప్రత్యేకంగా ఆస్తిహక్కును కల్పించి ఆర్థిక సమానత్వాన్ని సాధించడం
4) గిరిజనుల కోసం ప్రత్యేక విద్యా సంస్థలను ఏర్పాటు చేయడం

12. బ్రిటిష్ వలస పాలకులు, భూస్వాములు, వడ్డీ వ్యాపారులు, ముత్తేదారులకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్‌లోని నాటి తూర్పు గోదావరి జిల్లా చోడవరం తాలూకాలోని రంప ప్రాంతంలో కోయ తెగ చేసిన రంప తిరుగుబాటుకు నాయకత్వం వహించిన నాయకుడు?
1) రామ భూపతి
2) లక్ష్మణ భూపతి
3) రామానందు భూపతి
4) ముక్తేశ్వర భూపతి

13. కింది స్టేట్‌మెంట్లలో సరైనవి?
ఎ. మరాఠా పాలకులు, బ్రిటిష్ వలస పాలకులకు వ్యతిరేకంగా 1809లో తెగ పోరాటం చేసింది
బి. బ్రిటిష్ వలస పాలకులు, వడ్డీ వ్యాపారులకు వ్యతిరేకంగా 1880లో గోండులు తిరుగుబాటు చేశారు
సి. మద్రాస్ అటవీ చట్టం-1882 వల్ల పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న కొండరెడ్లు, కోయ తెగలు తమ జీవనాధారాన్ని కోల్పోయారు
డి. మన్యం తిరుగుబాటు రూపంలో 1922-24 మధ్య కాలంలో జరిగిన గిరిజన ఉద్యమానికి అల్లూరి సీతారామరాజు నాయకత్వం వహించాడు
1) ఎ, బి సరైనవి, సి, డి తప్పు
2) ఎ, బి తప్పు, సి, డి సరైనవి
3) ఎ, బి, సి, డి సరైనవి
4) ఎ, బి, సి, డి తప్పు

14. హీరామాంజీ ఏర్పాటు చేసిన ఆదివాసీ కల్యాణ్ సమితి ఎవరి సంక్షేమానికి ఉద్దేశించింది?
1) భిల్ తెగ 2) గోండు తెగ
3) సంతాల్ తెగ 4) నాగా తెగ




15. 1913-14 మధ్య కాలంలో రాంచీ జిల్లాలో ఒరాన్ తెగలో చైతన్యాన్ని తెచ్చేందుకు జాత్రాభగత్ ప్రారంభించిన మతపరమైన నేపథ్యం గల గిరిజన ఉద్యమం?
1) జాత్రాభగత్ ఉద్యమం
2) ఒరాన్ భగత్ ఉద్యమం
3) తానా భగత్ ఉద్యమం
4) రాంచీ భగత్ ఉద్యమం

16. అణగారిన వర్గాల ఆత్మగౌరవాన్ని కాపాడటానికి 1925లో ఆత్మగౌరవ ఉద్యమాన్ని ప్రారంభించింది?
1) పీ త్యాగరాజ శెట్టి
2) శివాజీరావ్ గైక్వాడ్
3) సాహు మహరాజ్
4) రామస్వామి నాయకర్

17. కింది స్టేట్‌మెంట్లలో సరైనవి?
ఎ. అణగారిన వర్గాల అభ్యున్నతికి కేరళలో శ్రీనారాయణగురు 1905లో శ్రీనారాయణ ధర్మపరిపాలన సంస్థను స్థాపించారు
బి. మహారాష్ట్రలో అణగారిన వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పులే 1875లో సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించారు
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

18. శ్రీమన్నారాయణ ధర్మపరిపాలన సంస్థ కార్యదర్శిగా ఉన్న టీకే మాధవన్ సంస్థ లక్ష్యాల ప్రచారం కోసం 1914లో ప్రారంభించిన పత్రిక?
1) దేశాభిమాని 2) ప్రాంతాభిమాని
3) శ్రీనారాయణాభిమాని
4) ద్రవిడాభిమాని

19. కింది అంశాలు, సంవత్సరాలను జతపర్చండి?

| | |
|---|---|
| ఎ. జస్టిస్ ఉద్యమం | 1. 1949 |
| బి. నాడార్ బ్యాంక్ | 2. 1910 |
| సి. నాడార్ మహాజన సంఘం | 3. 1921 |
| డి. ద్రవిడ మున్నేట్ర కజగం | 4. 1916 |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-3, బి-4, సి-2, డి-1
3) ఎ-4, బి-3, సి-2, డి-1
4) ఎ-2, బి-1, సి-4, డి-3

20. పెరియార్ రామస్వామి నాయకర్‌కు సంబంధించి సరికాని అంశం?
1) ఆత్మగౌరవ ఉద్యమాన్ని వ్యాప్తి చేయడానికి 1925లో కుడి అరసు అనే తమిళ వార పత్రికను ప్రారంభించాడు
2) 1924లో కేరళలో జరిగిన వైకోమ్ సత్యాగ్రహంలో క్రియాశీల పాత్ర పోషించాడు
3) 1928లో రివోల్ట్ అనే ఆంగ్ల పత్రికను స్థాపించాడు
4) 1936లో జస్టిస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు

21. స్వామి వివేకానంద సలహాపై ఏర్పాటైన శ్రీనారాయణ ధర్మపరిపాలన సంస్థ ప్రారంభించిన మాసపత్రిక?
1) ద్రవిడ విజయం 2) వివేకోదయం
3) ధర్మ సంస్థాపన 4) ధర్మయుద్ధం

22. జతపర్చండి.

| మహాత్మ జ్యోతిబా పులే రచనలు | సంవత్సరం |
|---|---|
| ఎ. సార్వజనిక్ సత్యధర్మపుస్తక్ | 1. 1891 |
| బి. గులాంగిరి | 2. 1855 |
| సి. తృతీయరత్న (ధర్మ) | 3. 1881 |
| డి. శేత్కార్యాచా అసూడ్ | 4. 1873 |

1) ఎ-4, బి-2, సి-1, డి-3
2) ఎ-1, బి-2, సి-3, డి-1
3) ఎ-3, బి-4, సి-1, డి-2
4) ఎ-1, బి-4, సి-2, డి-3

23. కింది అంబేద్కర్ కార్యక్రమాలు, సంవత్సరాలను జతపర్చండి?

| | |
|---|---|
| ఎ. మహల్ నీటి పోరాటం | 1.1930 |
| బి. పూనా కమ్యూనిటీ సత్యాగ్రహం | 2.1927 |
| సి. నాసిక్ కాలారామ్ దేవాలయ ప్రవేశం | 3.1946 |
| డి. పార్వతి దేవాలయ ప్రవేశ సత్యాగ్రహం (పూనా) | 4. 1929 |

1) ఎ-2, బి-3, సి-1, డి-4
2) ఎ-3, బి-2, సి-4, డి-1
3) ఎ-4, బి-2, సి-3, డి-1
4) ఎ-1, బి-4, సి-1, డి-2

24. 1923లో దళిత రాజకీయ సభను స్థాపించింది ఎవరు?
1) అంబేద్కర్
2) జ్యోతిరావు పులే
3) గోపాలస్వామి అయ్యంగార్
4) రామస్వామి నాయకర్

25. దళిత పాంథర్స్ ఉద్యమం ఎక్కడ జరిగింది?
1) ఆంధ్రప్రదేశ్ 2) ఉత్తరప్రదేశ్
3) హర్యానా 4) మహారాష్ట్ర

26. భాగ్యరెడ్డి వర్మ స్థాపించిన సంస్థలు, సంవత్సరాలను జతపర్చండి?

| | |
|---|---|
| ఎ. జగన్‌మిత్ర మండలి | 1.1912 |
| బి. స్వస్తిక్ వాలంటీర్ల సంఘం | 2.1915 |
| సి. సంఘ సంస్కార నాటక మండలి | 3. 1911 |
| డి. ఆదిహిందూ సోషల్ సర్వీస్ లీగ్ | 4. 1906 |

1) ఎ-3, బి-4, సి-2, డి-1
2) ఎ-1, బి-4, సి-3, డి-2
3) ఎ-4, బి-1, సి-2, డి-3
4) ఎ-4, బి-1, సి-3, డి-2

27. భాగ్యరెడ్డి వర్మ డిమాండ్లను అంగీకరించిన నిజాం రాజు ఏ జనాభా లెక్కల్లో దళితులను ఆదిహిందువులుగా నమోదు చేశారు?
1) 1911 2) 1921
3) 1931 4) 1941

28. కింది స్టేట్‌మెంట్లలో సరైనవి?
ఎ. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (1994), మహాజన సోషలిస్ట్ పార్టీ (2014)లను మందకృష్ణ మాదిగ స్థాపించాడు
బి. షెడ్యూల్డ్ కులాల్లో వివక్షకు వ్యతిరేకంగా మాల దండోరా ఉద్యమం కొనసాగుతుంది
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి సరైనవి 4) ఎ, బి తప్పు

29. దళితులకు శిశు సంరక్షణ సంస్థలను స్థాపించడం, కులాంతర వివాహాలను ప్రోత్సహించడం, బహు వివాహాలను వ్యతిరేకించడం వంటి లక్ష్యాల సాధన కోసం 1887లో ఏర్పాటు చేసిన సభ?
1) భారతీయ జాతీయ సాంఘిక సభ
2) భారతీయ సామాజిక పరిరక్షణ సభ
3) భారతీయ సంక్షేమ పరిరక్షణ సభ
4) భారతీయ దళిత పరిరక్షణ సభ

30. కింది స్టేట్‌మెంట్లలో సరైనవి?
ఎ. ఉద్యోగులతో పాటు దళిత మేధావులు, యువకులు, వ్యాపారుల మద్దతుతో దళిత సమస్యలపై పోరాడే లక్ష్యంతో కాన్షీరాం 1981లో దళిత్ శోషిత్ సమాజ్ సంఘర్షణ సమితిని ఏర్పాటు చేశారు
బి. కాన్షీరాం 1983లో బహుజన సమాజ్ పార్టీని స్థాపించాడు
సి. మహాత్మాగాంధీ 1925లో యంగ్ ఇండియా పత్రికలో హరిజనులకు గ్రామ నీటి వనరులను ఉపయోగించుకునే అవకాశం కల్పించాలని పాఠశాలలో ప్రవేశం కల్పించాలని అనేక వ్యాసాలు రాశాడు
డి. 1938లో గాంధీ దళితులను హరిజనులు అని పిలిచాడు
1) ఎ, బి సరైనవి, సి, డి తప్పు
2) ఎ, బి, సి సరైనవి డి తప్పు
3) ఎ సరైనవి, బి, సి, డి తప్పు
4) ఎ తప్పు, బి, సి, డి సరైనవి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-4, | 2-3, | 3-2, | 4-3, |
| 5-4, | 6-1, | 7-1, | 8-2, |
| 9-1, | 10-1, | 11-3, | 12-1, |
| 13-3, | 14-2, | 15-3, | 16-4, |
| 17-4, | 18-1, | 19-3, | 20-4, |
| 21-2, | 22-4, | 23-1, | 24-3, |
| 25-4, | 26-3, | 27-3, | 28-1, |
| 29-1, | 30-2. | | |



నూతనకంటి వెంకట్
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్-1 అధికారుల సంఘం
9849186827